పేదలకు వరం సీఎం సహాయనిధి

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్

హయత్‌నగర్, నవంబర్ 9 : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంగా మారిందని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరుకు చెం దిన ఉషయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.60 వేల చెక్కును శనివారం అందజేశారు.

పాఠశాల అభివృద్ధికి కృషి

పాఠశాల ఆవరణలో విద్యుత్ స్తంభం, లైట్లు వేయిస్తున్న మాజీ సర్పంచ్ ప్రభాకర్

కందుకూరు, నవంబర్ 9 : పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మండల పరిధిలోని గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్ అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల కోసం మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాల ఆవరణలో విద్యుత్ స్తంభం పెట్టించి వైరు, లైట్లను బిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధర్మనాయక్, పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

కందుకూరులో ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జగదీశ్వర్‌రెడ్డి

కందుకూరు, నవంబర్ 9 : 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కందుకూరు డివిజన్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి సూచించారు. ఈ అవకాశాన్ని ఎన్నికల సంఘం ఈనెల 28వ తేదీ వరకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని బాలాపూరు, కందుకూరు మండలాల్లో ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించినట్లు తెలిపారు. బీల్ వోలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారని తెలిపారు. 2025వ సంవత్సరం నాటికి 18సంవత్సరాలు నిండిన యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బీఎల్ వోలు రెండు రోజుల పాటు ఉదయం 9గంటల నుంచి అందుబాటులో ఉంటారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులతో పాటు బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

నేడు మాలల ఆత్మీయ సమ్మేళనం

బడంగ్‌పేట, నవంబర్ 9: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల గూడలో ఉన్న బృందావన్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం మాలల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు కార్పొరేటర్ గజ్జల రాంచందర్, నిర్వహణ కమిటీ సభ్యులు యంగల యాదగిరి, సత్యనారాయణ, కొండ్రు రాజలింగం తెలిపారు. ఉదయం 10 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అక్కడి నుంచి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీగా బయలు దేరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ జర్నలిస్టు మల్లెపల్లి లక్ష్మయ్య, మూర్తి, విశ్రాంత సైంటిస్టు రాజేశ్వర్ రావు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, మాలల ఐక్య వేదిక అధ్యక్షుడు బేర బాలకిషన్ తదితరులు హాజరవ్వనున్నట్లు తెలిపారు. మహేశ్వరం నియోజక వర్గంలో ఉన్న మాల సోదరులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి సభను విజయ వంతం చేయాలని వారు కోరారు.

మహిళల సంక్షేమానికి కృషి

మాట్లాడుతున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, నవంబర్ 9 : డివిజన్ పరిధిలోని మహిళల సంక్షేమానికి కృషి చేస్తానని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి తెలిపారు. శనివారం డివిజన్‌లోని కమలానగర్‌లో నూతనంగా ఏర్పడిన మహిళా సంక్షేమ సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశానికి కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాలనీ అభివృద్ధి కోసం నూతనంగా ఏర్పడిన కమలానగర్ మహిళా సంక్షేమ సంఘం సభ్యులకు తనవంతు సహాయ సహకారాలు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పుల్లమ్మ, సభ్యులు రమణిరెడ్డి, ఇందిర, విజయనిర్మల, మహాలక్ష్మి, ఇతర సంక్షేమ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

రక్తదానం చేస్తున్న సభ్యులు

ఆర్కేపురం, నవంబర్ 9 : రక్తదానం ప్రాణదానంతో సమానమని శ్రీశైవ క్షేత్ర పీఠం కమిటీ కార్యనిర్వహణ అధ్యక్షుడు ప్రసాద్, వనితాశక్తి ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ హేమ, పీఠం మేనేజర్ కోటేశ్వర్‌రావు అన్నారు. ఆర్కేపురంలోని శ్రీశైవ క్షేత్ర పీఠంలో శనివారం ప్రసాద్, హేమ, కోటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని తెలిపారు. పీఠాధిపతి శివస్వామి జన్మదినోత్సవాల సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ జన నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, శ్యాంసుందర్‌గౌడ్ పాల్గొన్నారు.

సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

కందుకూరు మండల కేంద్రంలో సర్వేను పరిశీలిస్తున్న సుధారాణి

కందుకూరు, నవంబర్ 9 : సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి సుధారాణి తెలిపారు. ఈ నెల చివరి వరకు సర్వే కొనసాగుతుందన్నారు. సర్వేలో మూడు రోజుల పాటు స్టిక్కర్లు అతికించారని పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో సర్వే పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ నేటి నుంచి నిర్వహిస్తున్న సర్వేలో ఎన్యూమరేటర్ల పాత్ర కీలకమని తెలిపారు. ఎలాంటి అలసత్వం వహించవద్దని పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఇంటి యజమాని ద్వారా 75 రకాల వివరాలను సేకరించాలని సూచించారు. తమకు కేటాయించిన ఇండ్లకు మాత్రమే వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సర్వే ఎంతో ముఖ్యమని అన్నారు. ఇంటి యజమానులు సైతం ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. తప్పులు దొర్లకు ండా జాగ్రతగా సర్వే నిర్వహించాలని కోరారు. మండలంలోని 35 గ్రా మ పంచాయతీలతో పాటు అనుబంధ గ్రామాల్లో కూడా నిర్వహించాల్సి ఉంటుందని వివరించారు. సర్వేను సూపర్ వైజర్లు ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రజలు సర్వేకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గీత పాల్గొన్నారు.

మీర్‌పేట బీన్‌దాయల్ నగర్‌లో సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లు

మహేశ్వరంలో..

బడంగ్‌పేట: మహేశ్వరం నియోజక వర్గం వ్యాప్తంగా ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే శనివారం నుంచి మొదలు పెట్టారు. మూడు రోజుల పాటు డోర్ స్టికర్లు పూర్తి చేసి సర్వే ప్రారంభించారు. బడంగ్‌పేట, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్, తుక్కుగూడ, జల్‌పల్లి మున్సిపాలిటీ, మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలలో సర్వే నిర్వహిస్తున్నారు. సర్వేల వివరాలు చెప్పడానికి ప్రజలు ముందుకు రావడం లేదు. వాస్తవాలు చెప్పడానికి చాలా మంది ముందుకు రావడం లేదని సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లు పేర్కొంటున్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

మన్సూరాబాద్, నవంబర్ 9: ప్రతి పోలింగ్ బూత్ నుంచి వంద మందిని క్రియాశీల సభ్యులుగా సభ్యత్వ నమోదును చేయించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు సుభాశ్ చందర్‌జీ తెలిపారు. ఎల్బీనగర్, చంద్రపురి కాలనీలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ క్రియాశీల సభ్యత్వ సంఘటన పర్వ్ జిల్లా వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాశ్ చందర్‌జీ మాట్లాడుతూ కులమతాలు, ప్రాంతాలకతీతంగా యావత్ దేశ ప్రజల నుంచి వికసిత్ భారత్‌కు విశేష మద్దతు వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కళ్లెం రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్లు వంగ మధుసూదన్‌రెడ్డి, పవన్‌కుమార్, బద్ధం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, లచ్చిరెడ్డి, నాయకులు నాంపల్లి రామేశ్వర్, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, గీతారెడ్డి పాల్గొన్నారు.

అల్మాస్‌గూడలో నేడు కోటి దీపార్చన

బడంగ్‌పేట, నవంబర్ 9: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడలోని ఆర్కా స్కూల్‌లో ఆదివారం సాయంత్రం కోటి దీపార్చన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆర్కా స్కూల్ చైర్మన్ తిర్మల్ రెడ్డి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన కోరారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలు భారీగా తరలి రావాలని కోరారు.

బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 9: ఓయూ పరిధిలోని బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ (బీఎఫ్ఏ) (అప్లైడ్ ఆర్ట్స్, పెయింటింగ్, ఫొటోగ్రఫీ) కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల మొదటి, మూడు, నాలుగు, అయిదు, ఏడు, తొమ్మిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈనెల 19వ తేదీ లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో 26వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్ సైట్ www.osma nia.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

అన్ని రంగాల్లో మహిళలకు అవకాశం కల్పించాలి

భాగ్యలక్ష్మిని సన్మానిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

కాచిగూడ,నవంబర్ 9: అన్ని రంగాల్లో మహిళలకు అవకాశం కల్పిస్తే దేశంలో జరుగుతున్న అనేక దుర్మార్గ చర్యలు సమసిపోతాయిని మాల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారం మహిళ సంఘాల సమావేశం మాల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ భాగ్యలక్ష్మిని పోరాట మహిళగా అభివర్ణించారు. అనంతరం జాతీయ ఓబీసీ సెంట్రల్ కమిటీ చైర్‌పర్సన్ ఎం.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఉద్దేశపూర్వకంగా మహిళా బిల్లును చెత్తబుట్టలో పడేశారని, ప్రస్తుత మోదీ ప్రభుత్వం మహిళా బిల్లుకు తుదిరూపు తెచ్చిందని, రానున్న రోజుల్లో మహిళలకు బంగారు భవిష్యత్ ఉంటుందని అన్నారు. చిన్నయ్య, వెంకటేశ్, రాజు, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

వైద్య శిబిరం వినియోగించుకోవాలి

అంబర్‌పేట, నవంబర్ 9 : బాగ్‌అంబర్‌పేట గురువాయూర్ శ్రీకృష్ణ మందిరం ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన ఉచిత డయాబెటిస్, డిటెక్షన్ అండ్ ప్రివెన్షన్ క్యా ంపును నిర్వహిస్తున్నట్లు చైర్మన్ డాక్టర్ పి.పుల్లారావు తెలిపారు. ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ శిబిరం కొనసాగుతుందన్నారు. ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, పోస్ట్ లంచ్ బ్లడ్ షుగర్, హెచ్‌బీఏ1సి టెస్ట్, న్యూరోపతి పరీక్షలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చికిత్స పొందుతూ మాజీ కానిస్టేబుల్ ఈశ్వర్ మృతి

ఎల్బీనగర్, నవంబర్ 8: ఇటీవలే పిక్ పాకెటింగ్ దొంగల ముఠా చేతిలో దాడికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ కానిస్టేబుల్ ఈశ్వర్ శనివారం మరణించాడు. కానిస్టేబుల్‌గా ఉండగానే పిక్ పాకెటర్స్, స్నాచర్స్‌తో సంబంధాలు పెట్టుకుని దందా నడిపిన ఈశ్వర్‌పై దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ మేరకు సెటిల్‌మెంట్ కోసమంటూ అక్టోబర్ 31వ తేదీన నగరానికి ఈశ్వర్‌ను పిలిపించిన దొంగల మూఠా మంద మల్లమ్మ చౌరస్తాలో బార్‌లో సిట్టింగ్ చేసి అనంతరం రోడ్డుపైకి వచ్చిన ముఠా సభ్యులు రోడ్డుపై ఉన్న ఈశ్వర్‌పై కారుతో ఢీ కొట్టారు. ఈశ్వర్‌ను ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ దాడికి సంబంధించి బిన్న కథనాలు వినిపిస్తుండటంతో సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సైదిరెడ్డి తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 9: వ్యక్తి అదృశ్యమయ్యాడు. పోలీసుల వివరాల ప్రకారం..శాస్త్రీపురం ప్రాంతానికి చెందిన వీరన్న ఈ నెల 5న ఉదయం ఇంట్లో నుంచి బయట కు వెళ్లి రాత్రి అయినా తిరిగి రాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బీబీఏ విద్యార్థులకు అవగాహన సదస్సు

మాట్లాడుతున్న రిటైల్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతినిధి చందా వడ్డె

హయత్‌నగర్, నవంబర్ 9 : హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థులకు (ఏఈడీసీ) అప్రెంటిషిప్ ఎంబెడెడ్ డిగ్రీ కోర్సుపై ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి రిటైల్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (రస్కి-ఆర్ఏఎస్‌సీఐ) దక్షిణ ప్రాంత ప్రతినిధి చందా వడ్డె ముఖ్యఅతిథిగా, వక్తగా అప్రెంటిషిప్ అంబిడెడ్ డిగ్రీ కోర్సుపై బీబీఏ విద్యార్థులకు ఈ కోర్సు విశిష్టతను నియమావళిని విపులంగా వివరించారు. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి వందశాతం ఉపాధి, ఉద్యోగవకాశాలు ఉంటాయని ఆమె వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడిగా ఆ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి బీబీఏ కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ నరసింహ, కామర్స్ అధ్యాపకులు డాక్టర్ బాలు నాయక్, డాక్టర్ శారద, బీబీఏ అతిథి అధ్యాపకులు మరియదాసు, అధ్యాపకులు, లైబ్రేరియన్ డాక్టర్ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వండి

విగ్రహాల ఏర్పాటు కోసం మున్సిపాలిటీ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాల

మణికొండ, నవంబర్ 9: మణికొండ మున్సిపాలిటీ పరిధిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాల కోరారు. ఈ మేరకు పుప్పాలగూడలోని మాజీ సర్పంచ్ సునీతారాజ్‌కుమార్ ఇంట్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడంతోపాటు పలు ప్రజా సమస్యలపై చర్చించారు. అదే విధంగా నవంబర్ 26తో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి 75 సంవత్సరం పురస్కరించుకొని ఆయనను స్మరిస్తూ విగ్రహాల ఏర్పాటు కోసం తీర్మానించారు. పుప్పాలగూడ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో, తానాషా హుడా కాలనీలో మరో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు తీసుకున్న అభిప్రాయాలను మణికొండ మున్సిపల్ కమిషనర్‌ను అనుమతి కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నవీన్‌కుమార్, కుండగళ్ల ధనరాజ్, రూపారెడ్డి, నాయకులు గుట్టమీది నరేందర్, గోరుకంటి విఠల్, ప్రకాశ్, ముత్తంగి లక్ష్మ య్య, అందె లక్ష్మణ్‌రావు, బొమ్మూ ఉపేందర్నాథ్‌రెడ్డి, యాలాల కిరణ్, షేక్ అరీఫ్, బాబురావు, సుమన్, రాజేంద్ర ప్రసా ద్, విజయలక్ష్మి, కీర్తిలతాగౌడ్, సుమ, టైగర్ రేఖ, మంజు, ప్రవీణ్, శ్రీబాబు, గణేశ్, సం తోశ్, రమేశ్, జై, అశోక్, బబ్లూ, శ్రీనివాస్, మహేందర్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

నీరజకు చానక్య అవార్డు

వ్యవసాయ యూనివర్సిటీ , నవంబర్ 9 : పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీఆర్‌సీఐ)2024 చానక్య అవార్డును రంగారెడ్డిజిల్లా రాజేంద్రనగర్ నార్మ సంస్థకు చెందిన పీఆర్ఓ డా.నీరజ స్వంతం చేసుకుందని పీఆర్‌సీఐ చైర్మన్ శ్రీనివాస్ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. నీరజ సంస్థ ట్రైనింగ్స్ , అధికారులు, శాస్త్ర వేత్తలు, టీచింగ్ నాన్‌టీచింగ్‌తోపాటు మీడియాకు ఎప్పటికప్పుడు సమాచారం అందించడంతో అందరి మన్ననలు పొందారని తెలిపారు.

సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డాక్టర్ వెంకటేశ్వర్లు

హయత్‌నగర్, నవంబర్ 9 : తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ నోముల వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల ఆవరణలో సైకాలజిస్ట్స్‌ల డిజిటల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సమావేశంలో సూర్యపేట జిల్లాకు చెందిన డాక్టర్ నోముల వెంకటేశ్వర్లును రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ ప్రకటించారు. త్వరలోనే జిల్లా కమిటీని పునర్వ్యవస్థీరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ త్వరలో జిల్లాలో సంఘం సభ్యత్వాన్ని పెంచడానికి కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థుల్లో పెరుగుతున్న విపరీత పోకడలకు మానసికంగా అపసవ్యంగా ఉండడమే కారణమన్నారు. సైకాలజిస్టులకు రాష్ట్ర స్థాయిలో ఒక సైకాలజిస్ట్స్ కౌన్సిల్ ఏర్పాటు చేయాల్సిన అవసరముందని తెలిపారు. ప్రతి కళాశాలలో ఒక సైకాలజిస్టుని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ ప్రసాద్, తోటి అధ్యాపకులు వెంకటేశ్వర్లుకు అభినందనలు తెలిపారు.

పరుగు పందెంలో విజయలక్ష్మికి కాంస్యపతకం

పతకాన్ని అందజేస్తున్న నిర్వాహకులు

ఆర్కేపురం, నవంబర్ 9 : ఉస్మానియా యూనివర్సిటీలో శనివారం నిర్వహించిన ఇంటర్ కళాశాల అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ ఫర్ బాల, బాలికల 2024-25లో కొత్తపేట శివానీ మహిళా కళాశాలకు చెందిన సేనావత్ విజయలక్ష్మి 800 మీటర్ల పరుగు పందెంలో సత్తాచాటి కాంస్య పతకం సాధించింది. ఈ సందర్భంగా విజయలక్ష్మిని శివానీ మహిళా కళాశాల చైర్మన్ రామ్‌రెడ్డి, సెక్రటరీ వెదిరే సుదర్శన్‌రెడ్డి అభినందించారు. రానున్న రోజుల్లో విజయలక్ష్మి మరిన్ని పతకాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

ఎంఫార్మసీ రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 9: ఓయూ పరిధిలోని ఎంఫార్మసీ పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫార్మసీ (పీసీఐ) మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈనెల 14వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈనెల 14లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్ సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

ఎమ్మెస్సీ డేటా సైన్స్ పరీక్ష ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 9: ఓయూ పరిధిలోని ఎమ్మెస్సీ డేటా సైన్స్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ డేటా సైన్స్ రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

బీఏ ఐదో సెమిస్టర్ పరీక్ష తేదీల మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 9: ఓయూ పరిధిలోని బీఏ ఐదో సెమిస్టర్ పరీక్ష తేదీలను మార్చినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలను ఈనెల 19వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు గతంలో ప్రకటించామని, పరీక్షలను అదేరోజు నుంచి నిర్వహిస్తున్నప్పటికీ, వివిధ పరీక్ష తేదీలను మార్చినట్టు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

AUCTION NOTICE

IN THE COURT OF THE JOINT REGISTRAR/DISTRICT COOPERATIVE OFFICER, RANGA REDDY DISTRICT.

E.P No.02/RRCUB/2016 **Dated: 24-09-2024**

The Ranga Reddy Cooperative Urban Bank Ltd (Decree Holder) has filed E.P against Sri K.Shankar S/o Narsimhulu and another judgment debtor for recovery of Decree amount of Rs. 4,08,938/- (Rupees Four Lakhs Eight thousand Nine Hundred Thirty Eight only) as on 02-08-2024 with 18% further interest and other charges till the date of realization of the due amount. The public auction sale of the below mentioned property will be conducted on **20-11-2024** i.e., at 11.00 AM at the said house site.

SCHEDULE OF IMMOVABLE PROPERTY

Flat No.102, (Extent 775 sq.feet) H. No. 11-13- 242/1/102, Shourya Avenue, Alkapuri Colony, Saroornagar Village, Revenue Mandal, Ranga Reddy District. with undivided share of land admeasuring 33.33 sq yds on plot No. 180 (southern part).

BOUNDARIES FOR FLAT NO. 102

North: Flat No.103, South: Open to sky, East: Open to sky, West: Stair case and Corridor

The participating bidders have to deposit Rs.20,000/- (Rupees Twenty thousand only) towards earnest money deposit by way of Demand Draft to the Sale Officer before commencement of the auction. The successful bidder needs to deposit 15% of the bid amount immediately after the bid is knocked down in his favour. The remaining amount along with required stamp fee has to be paid within (15) days from the date of auction without fail otherwise the auction sale stands cancelled and the paid amount will be forfeited. For further details contact the Sale Officer, Ranga Reddy CUB Ltd during the office hours.

(BY ORDER OF JOINT REGISTRAR/DISTRICT COOPERATIVE OFFICER, RANGA REDDY DISTRICT)

Sd/- K.Srinivasulu
Senior Inspector/Sale Officer
RANGA REDDY CUB LTD
Mobile No. 9248684770, LL No. 04024053899.

Date : 24-09-2024
Place : Hyderabad